రాష్ట్ర సాధనలో సార్ పాత్ర కీలకం

జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని. పలువురు వక్తలు

బన్సీలాల్‌పేట్/ఉస్మానియా యూనివర్సిటీ/అడ్డగుట్ట/బొల్లారం/అమీర్‌పేట్, ఆగస్టు 6 : తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని రాష్ట్ర మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం న్యూబోయిగూడలో ఉద్యమకారుడు ఎస్.రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన జయశంకర్ సార్ 90వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు కుర్మ లక్ష్మీపతి, ఏసూరి మహేశ్, విజయ్‌శంకర్, దేశపాక శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, కుమార్ యాదవ్, కుశాల్, లంకరాజు, శ్రీకాంత్‌రెడ్డి, అబ్బాస్, గజ్జెల శ్రీను, శ్రీలక్ష్మి, సదానంద్ పాల్గొన్నారు.

గాంధీ దవాఖానలో :

ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా టీజీడీఓ ఆధ్వర్యంలో గాంధీ దవాఖాన ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్.ఎన్.రాజకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి, వైద్యులు కృష్ణమూర్తి, సుబోధ్ కుమార్, అబ్బయ్య, మురళి, సురేశ్ పాల్గొన్నారు.

తొలిదశ ఉద్యమానికి ఊపిరి

తెలంగాణ జాతిపిత, తొలిదశ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంరర్ అని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర సాధనకు తొలి అడుగు వేసిన మార్గదర్శకుడు జయశంకర్ అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, పెండెం మనోహర్, దాసరి శ్రీనివాస్, సత్తయ్య గౌడ్, మహ్మద్, వసంత, అమర్ బాన్సోడే, మల్లేష్, నర్సింగ్, దేవయ్య, శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం డౌటన్ బజార్‌లో..

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతిని బొల్లారంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొల్లారం డౌటన్ బజార్‌లోని జయ శంకర్ సార్ విగ్రహానికి కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్,సీనియర్ నాయకులు రావుల సతీష్, కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి,నాగేష్ యాదవ్,శేఖర్,శత్రు,శ్రీనివాస్,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బోయిగూడలో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని

ఉస్మానియా యూనివర్సిటీలో..

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో నివాళులర్పించారు. వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వేర్వేరుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఓయూ మెయిన్ లైబ్రెరీలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ అచలా మునిగల్, మాజీ లైబ్రేరియన్ డాక్టర్ ఏఎస్ చక్రవర్తి, లైబ్రెరీ అసిస్టెంట్స్ పురుషోత్తం, పవన్‌కుమార్, శైలజ, హసన్ మహమ్మద్, దత్తాత్రేయ, సందీప్, శివప్రసాద్, మల్లికార్జున్, ప్రొఫెషనల్ అసిస్టెంట్ నరేశ్ కుమార్, సూపరింటెండెంట్ బిల్యా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిత్య స్ఫూర్తి ప్రొ. జయశంకర్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు ప్రొ.జయశంకర్ జయంతిని తెలంగాణ కాలుష నియంత్రణ మండలిలో ఘనంగా నిర్వహించారు. టీజీపీసీబీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ సభ్య కార్యదర్శి జి.రవి ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర ఆవశ్యకతను తెలంగాణ ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీపీసీబీ ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

గాంధీ దవాఖానలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, ప్రొఫెసర్లు

డౌటన్ బజార్ చౌరస్తాలో సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులరిస్తున్న కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ తదితరులు

ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఓయూ మెయిన్ గ్రంథాలయ ఉద్యోగులు

బొల్లారంలో సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత తదితరులు

జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి బీఆర్ఎస్ నాయకులు తదితరులు

పీజీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 6: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంకామ్ (ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్‌ఐఎస్సీ, ఎంజేఅండ్‌ఎంసీ తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 20 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు.రూ.300 అపరాధ రుసుంతో 27 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవవాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కంటోన్మెంట్ ఒకటో వార్డుకు చెందిన బాధితులకు జీహెచ్.దివ్య రాణి,జి.జగన్నాథ్,సయిరాబేగం, డి.శంకర్ మంగళవారం బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి (సీఎంఆర్ఎఫ్) నిధులతో మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు బోయిన్‌పల్లి కార్యాలయంలో అందజేశారు. – బొల్లారం,ఆగస్టు 6

అభినందనలు: బేగంపేట్‌లో ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ రామయ్యను మంగళవారం డీజీపీ జితేందర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నందిగామ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే సమయంలో వెంకమ్మ గూడెంలో ఓ భర్త తన భార్యను కిరాతంగా హత్య చేశాడు. ఈ కేసుకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ రామయ్య లోతుగా దర్యాప్తు చేసి సరైన ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు నిందితుడికి జీవిత కాలం జైలు శిక్ష విధించినందుకు డీజీపీ జితేందర్ అభినందించినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. –బేగంపేట్

నేడు హ్యాండ్లూమ్ వాక్

కార్వాన్, ఆగస్టు 6 : ఈ నెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా ప్రతి జిల్లాలో హ్యాండ్లూమ్ వాక్ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని నెక్లెస్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి చేనేత కార్మికులందరూ ర్యాలీగా వెళ్లి పీపుల్స్ ప్లాజాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ ఎక్స్‌పో, హ్యాండ్లూమ్ వాక్‌లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి చేనేత కార్మికుడితో పాటు పద్మశాలిలు పాల్గొనాలని అంబటి శ్రీనివాస్ కోరారు.

యువకుడు అదృశ్యం

బొల్లారం,ఆగస్టు 6:ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో లారీ డ్రైవర్‌గా పనిచేసే కులేశ్వర్ పటేల్ గత నెల 31న ఇంటి నుంచి వెళ్లి ఇంతవరకు తిరిగి రాకపోవడంతో స్నేహితుడు వేద్ ప్రకాశ్ బంధువులను,స్నేహితులను విచారించినా ఆ చూకీ లభ్యం కాలేదు.వేద్ ప్రకాశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, ఆగస్టు 6: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అనారోగ్యంతో గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారం నెంబర్ 6 లో గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చిరు వ్యాపారులను వేధించొద్దు:ఎమ్మెల్యే తలసాని

బేగంపేట్, ఆగస్టు 6: ట్రాఫిక్ నిబంధనల పేరుతో చిరు(ఫుట్‌పాత్) వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయవద్దని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. మోండా మార్కెట్, పాత గాంధీ ఆసుపత్రి, ఓల్డ్ జైల్‌ఖానా తదితర ప్రాంతాల్లో ఫుట్‌ప్రాంతాల్లో వ్యాపారాలు చేసే చిరు వ్యాపారులంతా మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్దకు చేరుకొని వారి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ట్రాఫి క్ అధికారులు తమను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్పందించిన ఎమ్మెల్యే మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్‌కు ఫోన్ చేసివ్యాపారులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించారు. కార్యక్రమంలో హాకర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

సమస్యలను వివరిస్తున్న మోండా మార్కెట్ వ్యాపారులు

కంటోన్మెంట్ ఒకటో వార్డు బోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ విద్యార్థులకు క్రీడాపరికరాలు,టీ షర్ట్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో జంపన రవి,అజిత్ కళ్యాణ్, వరప్రసాద్,పవన్,రాజేష్,ముఖేష్ పాల్గొన్నారు.– బొల్లారం

జన్మదిన శుభాకాంక్షలు

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదిన వేడుకలు మంగళవారం లీ ప్యాలెస్ గార్డెన్‌లో జరిగాయి. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు వృద్ధాశ్రమాల్లో పండ్లు, మెడికల్ కిట్‌లను పంపిణీ చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

అడ్డగుట్ట, ఆగస్టు 6 : గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... అడ్డగుట్టలోని రేషన్ షాపు డీలర్ మల్లికార్జున్ అతడి కుమారుడు వీరసాయిలు ఇద్దరు కలిసి రేషన్ షాపులో ఏడు రూపాయల చొప్పున బియ్యాన్ని ఖరీదు చేసి కొనుగోలు చేస్తారు.

అయితే వినియోగదారుల నుండి కొనుగోలు చేసిన బియ్యాన్ని చందానగర్‌లోని స్వీట్ షాపు యజమాని ఫణీందర్‌కు పదిహేను రూపాయలకు విక్రయిస్తుంటారు. ఇదే క్రమంలో మంగళవారం కూడా నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని వీరిద్దరు ఈస్ట్ మారేడ్‌పల్లిలోని టీచర్స్ కాలనీ నుంచి ఆటోలో డ్రైవర్ భక్తా తుకారాంతో కలిసి తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న తుకారాంగేట్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని వారిని పట్టుకున్నారు. ఆటోడ్రైవర్‌తో పాటు బియ్యాన్ని విక్రయించిన, కొనుగోలు చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శంకర్ తెలిపారు.

స్వచ్ఛ, పచ్చదనంతో కళకళలాడాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి

ఉస్మానియా యూనివర్సిటీ/అమీర్‌పేట్/సికింద్రాబాద్/బన్సీలాల్‌పేట్/అడ్డగుట, ఆగస్టు 6: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని తార్నాక, బౌద్ధనగర్ డివిజన్లలో మంగళవారం నిర్వహించారు. తార్నాక డివిజన్‌లోని కిమ్టీ కాలనీ, నాగార్జుననగర్ కాలనీ, హనుమాన్ నగర్‌లలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించి, మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ హేమలత, ఎంటమాలజీ అధికారులు రాజశేఖర్, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. బౌద్ధనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

విరివిగా మొక్కలు నాటాలి

తమ చుట్టూ ఉండే పరిసరాలు స్వచ్ఛదనంతో కూడిన పచ్చదనంతో కళకళలాడినప్పుడే ప్రజారోగ్యం విరాజిల్లుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి పేర్కొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్ఆర్‌నగర్ యూపీహెచ్‌సీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి పాల్గొని యూపీహెచ్‌సీ ఆవరణలో పెరిగిన మొక్కలు, ఇతర వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారి డాక్టర్ హేమలత, యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న, సిబ్బంది బి.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి డివిజన్‌లో..

ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భగస్వాములు కావాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ పిలుపునిచ్చారు. రెండో రోజు నిర్వహించిన పచ్చదనం కార్యక్రమంలో కార్పొరేటర్ హేమ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మన భాధ్యత

జీహెచ్ఎంసీ ద్వారా వారం రోజులపాటు 'పచ్చదనం–స్వచ్ఛదనం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని జీహెచ్ఎంసీ 147 వార్డు అధికారి కిరణ్‌రెడ్డి అన్నారు.

కొండారెడ్డి పార్కులో..

పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తుకారాంగేట్ కొండారెడ్డి పార్కులో హార్టికల్చర్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ మొక్కలను నాటారు.

యూపీహెచ్‌సీ ఆవరణలో చెత్త ఉన్న పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంహో డాక్టర్ వెంకటి

తార్నాకలో మొక్క నాటుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత

బౌద్ధనగర్‌లో .. కార్పొరేటర్ కంది శైలజ


కొండారెడ్డి పార్కులో..కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

ఎస్సీ డిక్లరేషన్ నిధులను కేటాయించాలి

అడ్డగుట్ట, ఆగస్టు 6 : కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులను కేటాయించాలని బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా మహంకాళి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం మారేడ్‌పల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం మారేడుపల్లి తహశీల్దార్ భీమయ్య గౌడ్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల సారంగాపాణి మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీ రుణాలకు సంవత్సరానికి రూ.1000 కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజు, బీజేపీ నాయకులు శారదా మల్లేష్, మేకల చంద్రశేకర రావు(ఇంద్రన్న), శంకర్, మహేందర్, హంసరాజు, సత్యనారాయణ, కృష్ణమూర్తి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాస్క్యులర్-ఎండోవాస్క్యులర్‌లకు

ఆధునిక శస్త్ర చికిత్సలు

సన్‌షైన్ ఎండీ డాక్టర్ గురువారెడ్డి

బేగంపేట్‌లోని కిమ్స్–సన్‌షైన్ ఆసుపత్రిలో వాస్క్యులర్–ఎండోవాస్క్యులర్ సర్జరీ, డయాబెటిక్ ఫుట్‌కేర్ విభాగాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ గురువారెడ్డి

బేగంపేట్ ఆగస్టు 6: బేగంపేట్‌లోని కిమ్స్–సన్‌షైన్ ఆసుపత్రిలో మంగళవారం వాస్క్యులర్–ఎండోవాస్క్యులర్ సర్జరీ, డయాబెటిక్ ఫుట్‌కేర్ విభాగాన్ని సన్‌షైన్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ గురువారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేగంపేట్‌లోని సన్‌షైన్ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ గురువారెడ్డి, ఎండో వాస్క్యులర్ కన్సల్టెంట్ డాక్టర్ నిషాన్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. మానవ శరీరంలో రక్తాన్ని అన్ని భాగాలకు సరఫరా చేసే రక్తనాళాలు గడ్డ కడితే వచ్చే వాస్క్యులర్ సమస్యలను మల్టీ డిసిప్లినరీగా అన్ని భాగాల సమన్వయంతో రోగులకు చికిత్సలు అందించేందుకు ఈ విభాగాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. నడుస్తున్న క్రమంలో పిక్కలు పట్టడం,మధుమేహం ఉన్న వారి పాదాల్లో పుండ్లు, స్మోకింగ్ కారణంగా కాళ్లు, వేళ్లు నల్లబడటం వంటి సమస్యలతో బాధపడే వారికి పాదాల స్కానర్, యూరోపతి చెకప్ టూల్స్, పీఆర్అండ్ ఏ బీ ఐ పరికరాలతో సమస్య తీవ్రతను గుర్తిచి సరైన చికిత్సను అందివచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భవానీ, కమలాకర్‌రావు, హేమంత్,ఆసుపత్రి సీఈవో సుధాకర్‌జాదవ్ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు బలం

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 6: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెస్త కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. తల్లిపాలు పట్టడంలో జరిగే లోపాల గురించి వివరించారు. ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని, అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. ఆరు నుంచి 24 నెలల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో బస్తీ పెద్దలు హరి, వెంకటేశ్, శ్రీనివాస్, ముత్తయ్య, వార్డు సభ్యురాలు లత తదితరులు హాజరయ్యారు.

10 నుంచి 'ది పీడియాట్రిక్ అనస్థిషియా కనెక్ట్' సదస్సు

అమీర్‌పేట్, ఆగస్టు 6 : భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న పీడియాట్రిక్ అనస్థిషియాపై 'ది పీడియాట్రిక్ అనస్థిషియా కనెక్ట్' పేరుతో ఈ నెల 10 నుంచి రెండు రోజుల పాటు పీడియాట్రిక్ అనస్థిషియా లజిస్టులు సమావేశం కానున్నారు. ఐఎస్ఎ తెలంగాణ శాఖతో కలిసి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ అనస్థిషియాలజిస్ట్స్ (ఐఏపీఎ) ఆధ్వర్యంలో బేగంపేట్‌లోని హోటల్ 'ది ప్లాజా'లో జరుగనున్న ఈ రెండు రోజుల మిడ్ టర్మ్ సీఎంఈ 2024కు దేశవ్యాప్తంగా దాదాపు 200 మంది నిపుణులు హాజరు కానున్నారని ఐఏపీఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజా నర్సింగ్‌రావు తెలిపారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Rohit Gupta** is the owner of SCB No.6-30-127, Plot No. 28, land admeasuring 232 sq.yds., in survey no. 155 situated at Radha Swamy Co_Operative Housing Society, Thokatta Village, Secunderabad Cantonment Who acquired the same vide Registered Release Deed No.985/2024 dated 9-5-2024 . The original link document Registered deed of absolute sale no. 4748/1983 dated 4-9-1983 is lost. Whosoever has found the above mentioned original document and whoever has got any claims or rights over the above mentioned property. Please contact Sd/- **J.SIVANESAN,** Advocate, **Contact No. 9393099915** within 10 days from date of publication of this notice.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT KUKATPALLY
O.S.No. 621 of 2023

Between: Maqsood Ahmed Khan & 3 others ...Plaintiffs
AND
The Tahasildar, Kukatpally Mandal & others ...Defendants

To
All concerned

Please take notice that the above suit vide O.S.No. 621 of 2023 is filed by the plaintiffs against the defendants to declare the plaintiffs as legal heirs of Late Fateh Sultan Khan and the said suit is posted on 02-09-2024 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said Court on 02-09-2024 at 10.30 AM, failing which the suit will be decided on merits in your absence.

// By Order of the Hon'ble Court //
Sd/- MD. KHALEEL PASHA, Advocate
Off: H.No. 12-4-241, Anjaiah Nagar, Moosapet, Hyderabad-500 018,
Ph: 994911832.

IN THE COURT OF THE HON'BLE COOPERATIVE TRIBUNAL, AT: GANDHI BHAVAN
I.A.No.59 of 2024 in C.T.A. Sr. No. 513 of 2024

Between:
Mohd. Lokeman & 2 Ors ...Appellants
AND
Arbitrator/Deputy Registrar & Ors. ...Respondents

To
1. Mrs. Thaniya Fathima, W/o Lt. Sadath H. Khan Age: Major, Occ: Household, R/o Flat No. 404, Plot No. 10-5-64/3/1 Thirumala Royal Eden, 1st Lancer, Sri Ram Nagar Colony, Masab Tank Hyderabad
2. Mr. Feroz Ahmed, S/o Lt. Mr. Nizamuddin Ahmed Age: 53 years, R/o H No. 8-2-248, Flat No. 12-A, VST Colony Near Nagarjuna Hills, Road No. 3 Banjara Hills, Hyd-34
3. Mrs. Tultul Ahmed, W/o Mr. Feroz Ahmed Age: 52 years, Occ: Homemaker R/o H No. 8-2-248.Flat No. 12-A, VST Colony, Near Nagarjuna Hills,Road No. 3, Banjara Hills, Hyd-34
4. Mrs. C. S. Babitha, W/o Lt. C.B Sharma Rao Age: 42 years, Occ: Service, R/o H. No. 155, Picket, Secunderabad Quarter No. D6, A.A.I Colony, Hyderabad Airport, Begumpet , Hyd-16

Please take notice that the Appellants herein have filed an appeal against the order issued in ARC No. 06 of 2018 dated 04.03.2023 issued under section 71(1) of T.S.C.S Act - VII of 1964 (The Act) and the same is posted for your appearance in I.A. No. 59 of 2024 in CTA Sr. no. 513 of 2024. You are hereby directed to appear in person or through your counsel on **09.08.2024** at 10.30 A.M before the Hon'ble Cooperative Tribunal At Gandhi Bhavan failing which the case will be decided in your absence.

By the order of the Tribunal
Sd/- **B.Bharath Redd